
# భ్రమర పంచకం

కాశీపట్నం సీతావసంతలక్ష్మి



వాన కురిసి కురిసి నాలుగురోజుల అనంతరం ఆరోజే వెలిసింది.

వీధి వరండాలో కూర్చుని "టైమ్స్ ఆఫ్ ఇండియా" లోని వాంటెడ్ కాలమ్స్ శ్రద్ధగా పరికిస్తున్న క్రిష్ణవేణి "పోస్ట్" అన్న కేకకు ఉలిక్కిపడకుండానే తలెత్తింది. రోజూ ఈ కేక కోసం ఒళ్ళంతా చెవులు చేసుకుని ఎదురు చూస్తోందాయె మరి. గుండెల్లో కొద్దిగ ఆతృత. గబుక్కున పడక్కుర్చీ లోంచి లేచి ఉత్తరం అందుకుంది. కవర్ మీద బాంక్ ఎంబ్లెమ్ దడ దడ లాడే గుండెల్తో, కొద్దిగా వణికే చేతులతో ఉత్తరం బయటికి తీసి గబగబా చదివింది. తనకు బాంక్‌లో ఉద్యోగం వచ్చింది. ఒక్క విసురు ఎగిరి గంతేసి వంటింట్లోకి వెళ్ళింది.

"మమ్మీ! నాకు రమా వాళ్ళన్న పని చేస్తున్న బాంక్‌లో ఉద్యోగం వచ్చింది. మొత్తం ఐదువందలొస్తుంది డి. ఏ తో సహా. మమ్మీ ఉద్యోగం వదలకూడదు" అంటూ గారాలు పోతూ వివరించింది తల్లికి వేడికోలుగా.

"ఒక ప్రక్కనించి పెళ్ళి సంబంధాలు వస్తుంటే మధ్యలో ఉద్యోగమంటావేమిటి క్రిష్ణా! కాస్త ఆలోచించు. నువ్వా చిన్న పిల్లవు కాదు కదా! అయినా నాన్నగారిని కూడా రానీ అప్పుడు చూద్దాం. ఏంతా? పదకొండున్నరయిందా? ఒంటిగంటకి మీ డాడీ వస్తారుగదా!" కామేశ్వరి కూతుర్ని వారించింది.

"అదికాదు మమ్మీ! ఈ జాబ్ వేరే ఊళ్ళోనయినా కాదు. ఉన్న ఊళ్ళో, తెలిసిన వారి మధ్య భయమేమీ ఉండదు మమ్మీ" క్రిష్ణ దీర్ఘం తీసింది.

"ఏమోనే క్రిష్ణా! మీ నాన్నగార్ని రానీ చూద్దాం" కామేశ్వరి దాటేసింది.

"అయితే ఈలోగా నేనోసారి రమా వాళ్ళింటికి వెళ్ళొస్తా" అంటూ చెప్పేది వినకుండా చెప్పు లేసుకుని, చరచరా బైటకు నడిచింది క్రిష్ణవేణి.

క్రిష్ణవేణి తెల్లగా, బొమ్మలా ఉంటుంది. పేరుకు తగ్గట్టు పెద్ద బారెడు జడ. వాలుజడ వేసుకుంటుంది. మరీ చక్రాలంతేసి కాకపోయినా విశాలమయిన కళ్ళు, ఆమె కనుబొమల మధ్య ఒక గీత గీస్తే బాణంలా ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే అందమయినది. క్రిష్ణవేణి తండ్రి ఆ ఊరిలోనే ఉన్న ఒక ఫ్యాక్టరీలో ఇంజనీరు. ఫ్యాక్టరీ ఆవరణలోని క్వార్టర్సులో నివాసం. ఏమ్మే పాసయిన క్రిష్ణవేణి ఆధునిక భావాలు గల ఇరవయి రెండేండ్ల యువతి. మొత్తానికెలా అయితేనేమి తల్లితండ్రులను ఒప్పించి, ఉద్యోగంలో చేరడానికనుమతి సంపాదించింది. కానీ ఒక్కషరతు మీద – తనకు వివాహం నిశ్చయం కాగానే మానేసేటట్లు.

బాంక్ కాస్త దూరమే. క్రిష్ణవేణి తండ్రి శర్మగారు మొదటిరోజు కారు తీసుకొని వెళ్లమన్నారు. తరువాత 26 వ నంబరు బస్సు తిన్నగా బాంకి దగ్గరే ఆగుతుందని తెలుసుకుని దాంట్లోకి ఒక సీజన్ టిక్కెట్టు తీసుకుంది క్రిష్ణవేణి. మొదటిరోజు క్రిష్ణవేణి కింకా బాగా జ్ఞాపకం. బ్రాంచి మేనేజరు ప్రభాకరరావు రమా వాళ్ళన్నయ్యే. కుటుంబ పరిచయమింతకు ముందునుంచీ ఉన్నా ప్రస్తుతం తనకు బాస్ అయ్యేడు గనుక కాస్త బెరుకుగానే అనిపించింది. అతను నలభయి అయిదేండ్ల బ్రహ్మచారి. రమ అతని ఆఖరు చెల్లెలు. బియ్యేవరకు క్రిష్ణవేణి క్లాస్‌మేట్. అప్పుడే పెళ్ళి కుదిరింది, తండ్రి లేని రమకు.

పెద్ద కథ

ఆరోజు ఉదయం కరక్టుగా 10 గంటలకు బాంకిలో హాజరయింది క్రిష్ణవేణి. కారులో వచ్చిన ఈ క్లర్కు ఎవరా అని

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.
అశోకా పెన్స్
& బాల్ పెన్సు
REGD No. 143646
అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారుచేయబడుచున్నవి.
అశోకా పెన్ వర్క్సు, తెనాలి. (ఆంధ్ర)

వధువు కావలెను
M. A. చదివి మంచి కంపెనీలో ఉద్యోగస్తుడైన 28 సం॥ల వయస్సు కలిగిన కౌశిక గోత్ర వైదిక బ్రాహ్మణ యువకునకు ఉద్యోగంచేస్తున్న బ్రాహ్మణ వధువు కావలెను. శాఖ నిమిత్తము లేదు. ఫోటో, జాతకముతో సంప్రదించండి.
పోస్టుబాక్సు నెం. W. 171.
C/o ఆంధ్ర సచిత్రవారపత్రిక,
గాంధీనగర్. విజయవాడ-3.
VANI PUBS

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు.17.

మీ అబ్బాయి చదువు - శుభవార్త
ఈ క్రింది ప్రభుత్వ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్షల ప్రత్యేక కోచింగ్ క్లాసులలో వెంటనే చేర్పండి.
1. కోరుకొండ సైనికస్కూలు: ది 2-7-80కి 10, 11 సం॥ల మధ్య.
2. డెహ్రాడూన్ : మిలిటరీ కాలేజి : ది 1-1-80 కి 11, 12 సం॥ల మధ్య
3. హైదరాబాద్, ఋషివాలి.
పబ్లిక్‌స్కూళ్లు (బాలికలు కూడా) ది. 1-10-79 కి 11, 12 సం॥ల మధ్య
ఇంగ్లీష్-తెలుగుమీడియంలు: నర్సరీనుండి మెట్రిక్ వరకు.
శ్రీ విద్యా విహార్ స్కూలు కూడా సౌకర్యం కలదు.
లలితానందనగర్, రింగ్‌రోడ్, గుంటూరు 6. ఫోన్ : 22084.
SATITA

# భ్రమర పంచకం

ఆశ్చర్యపోతున్న సహోద్యోగులందరికీ ప్రభాకర్రావు ఒక్కొక్కడిగా టోకున పరిచయం చేసేశాడు.

"క్రిష్ణవేణి అని మన ఆఫీసులో సుశీల సీటులోకి క్రొత్తగా చేరింది. మారము లేదూ! అదీ ఇదీ బియ్యేదాకా కలిసే చదివారు. దానికి పెళ్లి కుదిరింది, దీని కింకా లేదు! అంతే తే-." ఈ పరిచయానికి క్రిష్ణవేణి విస్తుపోయింది. తనని తనన్నయ్య కూడా 'అది' 'ఇది' 'ఏమే' 'ఒసే' అని అనడు. మరి ఇతనేమిటి? ఊఁ! పోన్లే, ఏదో పెద్దవాడు. మొదటి సారి తన కన్న ఏంతో పెద్దవాడు అయిన ప్రభాకర్రావు చేత అలా పిలిపించుకోవటం ఏ మాత్రం ఇష్టంలేదనే సంగతి, అతని దగ్గరెలా బయట పెట్టాలో తెలియక సతమత మయింది.

"ఇదిగో!" ఉలిక్కిపడింది. "అలా దిక్కులు చూస్తావేమిటి? ఇతను చక్రవర్తి, ఈతడు బాపూజీ, అదేలే మన నేత. అసలు పేరు బాబూరావు – నీ ప్రక్కసీటే. వీళ్లద్దరివీ. ఈ పెద మనిషి విద్యాసాగర్ మన కాషియర్. రామకిష్టా! వెళ్లి అందరికి 'జ్యోతి' నుండి కాఫీలు తీసుకురా. నీవూ తీసుకో." అని ప్యూనుకు పురమాయించి "ఈ దెబ్బకి వాడిని కూడా పరిచయం చేశేశాను క్రిష్ణవేణికి" అని చిన్నపిల వాడిలా నవ్వాడు ప్రభాకర్రావు బట్టతలని చేతో రాసుకుంటూ. చేతులు జోడించి అందరికీ నమస్కారం చేసింది.

అంతా నిలబడే కాఫీ త్రాగరు. రామకృష్ణతో వచ్చిన 'జ్యోతి' సర్వరు కప్పులు, డబ్బులు తీసుకొని వెళి పోయాడు.

ప్రభాకర్రావు క్రిష్ణవేణిని తన ఆఫీసు గదిలోనికి పిలిచి 'కూర్చో'మని పని గురించి వివరించాడు.

అంతా అయ్యాక "చూడు! మన బ్రాంచి చిన్నది. ఇందులో పని చేసేది మనమైదుగురమే! ఇదొక చిన్న కుటుంబం లాంటిదనుకో. కలిసి మెలిసి పని చేసుకు పోవాలి. అందుకనే బాధ్యతలను-విడగొట్టి పంచలేదు నేను. దీనివల్లపని అప్పుడప్పుడు కాస్త ఎక్కువా తక్కువా ఉంటుంది. సర్దుకుపోవాల్సొస్తుంది. ఎలా చెప్తావో మరి. ఏమిటో ఇంటో నీడపట్టు నుండాల్సిన ఆడపిల్లలు ఉద్యోగాల కోసం ఎగబట్టం! "నిట్టూర్చాడు" ఏం బావుకుందామనే?"

అదిగో! మళ్లీ ఏమే అంటాడు. అలా అనకుండా ఉంటే బాగుండును.

"ఇంట్లో ఏం తోచటం లేదండీ! అందుకని" వినయంగా జవాబు చెప్పింది క్రిష్ణవేణి అలా మొదలయింది ఆమె ఆఫీసు జీవితం.

* * *

ఆ రోజు ఆఫీసుమంది కష్టమర్సు లేరు. క్రిష్ణవేణి సీరియస్‌గా లెడ్జరు బుక్కుల్లో పెద్దదొకదాన్లో ఎంట్రీలు చేస్తోంది.

"నమస్కారం" చక్కటి కంఠం విని తలెత్తింది. "చెక్‌బుక్ తేవడం మరిచాను. విత్‌డ్రా చేయడమెలా?"

"పాస్ బుక్కుందా?"

"లేదు. అది కూడా తేలేదు. విడ్రాచేయడం వీలవదా?"

"ఏజంటుగారి నడిగొస్తానుండండి మీ ఎకౌంటు నంబరూ, మీపేరూ చెప్పండి."

పేరు చెప్పడానికెందుకో ఒక్కక్షణం సందేహించి "వాసు అని చెప్పండి. అకౌంటు నంబరు 695."

క్రిష్ణవేణి ప్రభాకర్రావు రూముకెడుతూంటే అతని చూపులు తనని వెంటాడుతున్న అనుభూతి కలిగింది.

"వాసేనా! ఫరవాలేదులే పాస్‌బుక్కు లేకపోయినా. విడ్రాయల్ ఫారంమీద తీసుకోమను" అని ఒక చిరునవ్వు పారేసి తిరిగి తన పనిలో నిమగ్నమయ్యాడు ప్రభాకర్రావు.

ఫారంమీద సంతకం, ఎకౌంటునంబరూ చెక్ చేసి మరో లెడ్జరులో పెట్టి ఏజెంటు గారి సంతకానికి పంపింది. ఇంతలో శ్రీనివాసులు మాట కలిపాడు.

"మీరిక్కడ కొత్తగా చేరినట్టున్నారే. అయినా ఈ సీటులో కొచ్చారెందుకు? అదేం విచిత్రమో ఇందులో కెవరొచ్చినా ఆట్టే రోజులుండరు. ఆడపిల్లయితే పెళ్ళి, మగవాడయితే మరో ఉద్యోగమో లేక ట్రాన్స్ఫరోను. నా ఉద్దేశ్యం మీరుండ కూడదని కాదు సుమండీ."

అతని మాటకారి తనానికి నవ్వొచ్చింది. తనూ కలకాలం ఉండాలనుకోవటం లేదుగా. పైకి మందహాసం చేసింది.

"మీ టోకెన్ తీసుకోండి శ్రీనివాసులు గారూ" అని మాత్రం అంది

"వాసూ అనండి చాలు" సవరించాడు.

వాసు టోకెన్ తీసుకుని కాషియరుండే కాబిన్ వైపు నడిచాడు. బాపూజీ క్రిష్ణ వేణితో మెల్లిగా గొణిగినట్లన్నాడు.

"భలే వదుల్చుకున్నారండీ! మాటలు మొదలు పెడితే ఆపడు గురుడు" అంటూ మళ్ళీ పని చూసుకోవడం మొదలు పెట్టాడు.

వాసుని చూసి బాపూజీ అసూయ చెందడం సహజం. కొద్దో గొప్పో కమల హాసన్ పోలికలున్న వాసు 'అలంకరణంతా ఆ యాక్టరు లాగే చేసుకుంటాడు. అతడు వేసుకున్న ముదురు నీలం బెల్ బాటం దాంట్లో టక్ చేయబడిన లేతనీలం మీద చిన్న ప్రింటున్న ఫుల్‌హాండ్స్ షర్టు దానిమీద వెడల్పు బెల్టు మీద పెద్ద వీస్ అనే అక్షరమున్న బకల్ కొట్టొచ్చినట్టు కనబడుతూ ఆకర్షణీయంగా ఉంటాడు వాసు. మెడ దిగుతూన్న వంకుల జుట్టు, చంద్రవంకను బోర్లించినట్లున్న గుబురు మీసాలూ కలిగిన వాసు ఆడపిల్లలు కోరుకునే స్వప్నసుందరుడిలాగే ఉంటాడు. బాపూజీకి వేమీలేవు మరి. ఎప్పుడూ సాదాగా తెల్లని ఖద్దరు పాంటు, షర్టు వేసుకుంటాడు. క్లోజ్ క్రాప్. మనిషి ఎక్కువగా పొడుగు లేకపోయినా, కొద్దిగా బళ్ళుగా ఉండి బలంగా కనిపిస్తాడు. క్రింది పలువరుసలో ముందు రెండు పళ్ళూ టెన్నిస్ ఆడుతూ పోగొట్టుకున్నానంటాడు. అతని అసలు పేరు బాబూరావు. ఖద్దరు తప్ప మరోటి కట్టనందువల్ల అందరూ అతన్ని నెరవాకి బాపూజీ అని పిలవటం మొదలు పెట్టారు. కాని చివరికదే అతని పేరుగా స్థిరపడి పోయింది. నలభయి సంవత్సరాల బాపూజీకి ఇలా పిలిపించుకోవటం, తద్వారా సంక్రమించిన పాపులారిటీ అంటే చాలా ఇష్టం. అయినా వాసుని చూస్తే కంటకం. అందులోనూ క్రిష్ణవేణితో పరిచయం పెంచుకోవడానికి వాసు పడుతున్న తాపత్రయం చూస్తే మంటగా ఉంది. ప్రక్కసీటు యువతి మాత్రాన బాపూజీ క్రిష్ణవేణి స్నేహం కబుర్లు తన వొక్కడి సొత్తవ్వాలని కోరుకున్నాడు. పైకి తొణకక్క పోయినా మనసులో ముల్లు గుచ్చుకున్నట్టు బాధ పడుతున్నాడీమధ్య.

*          *          *

ఆరోజు ముప్పయ్యవతారీఖు క్రిష్ణవేణి మొదటి నెలజీతం అందుకోబోతోంది. మనసులో ఉల్లాసం. రవికీ, కామేశ్వరమ్మకూ, తండ్రికీ బహుమతులేమయినా కొనాలి. ఏంకొంటే బాగుంటుందనే మీమాంసలో పడింది. ఆ రోజు లంచవర్లో ఆ మాటే అంది.


అందరూ వారి వారి టిఫిన్స్ బల మీద పెట్టుకొని తింటున్నారు. క్రిష్ణవేణి రోజూ మూడు పరోటాలు, కూరా చిన్న డబ్బాలో పెట్టి తెచ్చుకుంటుంది. ఆ రోజు కామేశ్వరమ్మ బంగాళాదుంపల కూర్మా చేసిచ్చింది. బాపూజీ "జ్యోతి" నుండి వచ్చిన మసాలాదోసె పార్సెల్ విప్పాడు. సాగర్ కారియర్ విప్పి పూర్తి భోజనం మొదలు పెట్టాడు. ఇంటి నుండి మనిషి వచ్చి ఇస్తాడు–కారియర్ భోజనం, విస్తరి, మరచెంబుతో నీళ్ళతో సహా. చక్రవర్తి మధ్యాహ్నాలు టీ తప్ప మరేమీ పుచ్చుకోడు. మసాలా పార్సెల్‌తోటే టీలూ వచ్చాయి.

"ఏమయినా ప్రెజెంట్స్ కొనాలండీ! ఏంకొనాలో తెలియటంలేదు. మా యింటో అందరికీ అన్నీ ఉన్నాయి" అంది పరాటా నోట్లో పెట్టుకోబోతూ క్రిష్ణవేణి.

"మీ నాన్నగారికి కఫ్‌లింక్స్, టైపిన్ సెట్ కొనండి. మీ అన్నకు టై కొనండి, మీ అమ్మగారికి సింపుల్. ఆడవాళ్ళ మనసుకి చీరకన్న దగ్గరేముంది?" ఇది సాగర్ పుద్దేశ్యం.

"అందరికీ బట్టలే కొనెయ్యండి. మీ అమ్మగారికి కావలిస్తే ఏదైనా స్టీలు వస్తువు కొనండి సరిపోతుంది" చక్రవర్తి సలహా. క్రిష్ణవేణి ఉత్సాహం చప్పగా చల్లారిపోయింది. అయినా పైకేమీ ప్రకటించకుండా తల తాటించింది.

"పోనీ ఓ పని చెయ్యండి మీరు. నాకు తెలిసిన వాళ్ళ గిఫ్టు షాపొకటుంది అక్కడ చాలా వెరైటీ ఉంది. జనరల్ ఐటమ్స్ ఏమయినా మీకు నచ్చినవి దొరుకుతాయేమో



## వధువు కావలెను

వయస్సు 24 సం॥లు, ఎరుపు చాయ, సన్నటి శరీరము, 5 అ. 5 అం.ల ఎత్తు, బ్యాంక్ ఉద్యోగము గల వైశ్య పోస్ట్-గ్రాడ్యుయేట్ యువకునకు తగిన వైశ్య గ్రాడ్యుయేట్ యువతి కావలెను. జాబ్ చేస్తున్నవారికి ప్రాధాన్యం.


వివరములకు ఫొటోతో వ్రాయండి.

**Box No. W-170.**

**C/o** ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగర్, విజయవాడ—3.

VTS












# భ్రమర పంచకం

చూడండి. లేకపోతే బట్టల షాపు లెలానూ ఉన్నాయి'' ఇది బాపూజీ రీజనింగ్.

''ఎక్కడుందండీ ఆ షాపు? కాస సరయిన డైరెక్షన్స్ ఇచ్చారంటే వెళి చూసొస్తాను'' కృష్ణవేణి ముఖం కాస వెలుగును పుంజుకుంది.

''రాజా బ్రదర్స్ ప్రక్క సందులోంచి పెద్ద మెయిన్ రోడ్డుకి కనెక్టింగ్ రోడ్ చివరుంది. మరీ పెద్ద షాపు కాదుగానీ చాలా మంచి వస్తువు లుంచుతాడు. గిఫ్ట్ ఎంపో రియం'' అని బాపూజీ వివరించాడు. ''ఒక వేళ మీకు తెలీక పోతే నా స్కూటర్ మీద తీసుకెడతాను రండి— మీ కభ్యంతరం లేక పోతే'' ఇన్విటేషన్ అందించాడు.

ఈ సలహా, సహాయం కృష్ణవేణికి వచ్చింది. ఇతనితో వెళ్ళొచ్చేస్తే ఆలశ్యం కాకుండా ఇల్లు చేరవచ్చు. ఆ మాటే పైకనేసింది.

''చాలా థాంక్సండీ మీ సహాయానికి'' అని కృతజ్ఞత వెల్లడించింది.

సాగర్ చక్రవర్తుల మనసులు మాడుతున్నా ముఖాలు ప్రసన్నంగానే ఉంచుకున్నారు.

''సాయంత్రం ఇటునుంచే వెడదామా'' అని బాపూజీ అడిగితే,

''అదేనయం కదండీ'' అని సమాధాన మిచ్చింది కృష్ణవేణి.

టిఫిన్ బాక్స్ ఖాళీ అయినా, జీతం వల్ల పర్సు బరువుగా ఉన్నట్టు తోచింది క్రిష్ణవేణికి. ఐదవగానే బాత్రూం లోవికెళ్ళి జడ మరోసారి చిన్నదువ్వెన్నతో దువ్వి వేసుకుని, కాంపాక్టు తీసి ముఖం కాస్త తాజాగా తయారయిందనిపించి పెన్సిల్‌తో బొట్టును మళ్ళీ డార్క్‌గా చేసుకుంది. ఇవన్నీ ఎప్పుడూ తన పర్సులో ఉండవలసిందే నంటుంది. అందుకే అందరిలా చిన్న పర్సు చాలదు క్రిష్ణవేణికి. ''పెద్ద బకేఖా'' అని తల్లీ, రవీ అప్పుడప్పుడు ఉడికిస్తూంటారు కూడాను. అయినా పట్టించుకోదు.

మెట్లుదిగి క్రిందికి వచ్చేసరికి బాపూజీ స్కూటరుతో వెయిట్ చేస్తున్నాడు.



మద్రాసులో అధికారాన్ని స్వీకరించిన అమెరికా దౌత్యోన్నతాధికారి శ్రీ డగ్లస్ యస్. క్రాకాన్

క్రిష్ణను చూడగానే స్టార్టుచేసి, గేరువేసి రెడీగా ఉంచాడు. క్రిష్ణ ఎక్కి సర్దుకుని కూర్చునేవరకూ ఆగి ఆపైన ''వెడదామా'' అని అడిగి మరీ స్కూటరును పోనిచ్చాడు. నిదానంగా నిశ్చలంగా నడుపుతున్న అతని నేర్పుకు మనసులోనే అభినందించింది.

ఇదే రవి అయితే, పట్టు క్కూర్చుంటే తప్ప క్రింద పడుతుందనే భయం క్రిష్ణవేణికి, అందుకే తనెపుడూ నాన్నగారితో కార్లో వెళ్ళటమే నయమనుకుంటుంది. హాయిగా ఆలోచనలలోపడి, రెండు చేతులూ వదిలి కూర్చున్న క్రిష్ణవేణి షాప్ రావటం, దాని ముందర జెర్క్‌తో స్కూట రాగటం గమనించక పొరపాటున చటుక్కుమని బాపూజీ భుజంపై చెయ్యి వేసింది. వెంటనే 'అయాం సారీ' అని స్కూటరు దిగి దూరంగా నిలబడింది.

భుజం మీద పడ్డ ఆమె సున్నితమైన వ్రేళ్ళ స్పర్శకు బాపూజీ గుండె ఝల్లుమంది. వింత సుతారంగా పట్టుకుంది. తన భార్య స్కూటరు మీద ఇటు పోండిలు అటూ కారేజీ పట్టుకుని, అడ్డంగా కూర్చుంటుంది. ఎన్నిసార్లు చెప్పినా! ఈమె వింత మృదువుగా ముట్టుకుంది?

"పదండి" అంటూ షాపులోకి దారి తీశాడు. క్రిష్ణవేణి తన తండ్రికి ఖరీదయిన పార్కరు పెన్ను, తల్లికి దంతపు దువ్వెన సెట్టు, అన్నకు స్కూటరు నడిపేటప్పుడు తలమీద పెట్టుకునే హెల్మెట్ కొంది ఆమె పరేజ్ చాలా బాగుందని బాపూజీ తెగ పొగిడాడు మరేవో వస్తువులు చూస్తూంటే అతడు తన చేతికి చేయి తగిలించినట్టనుమానం. క్షణ క్షణానికీ ఉల్లాసవంతమూ ఉద్రిక్తమూ అవుతున్న అతని వైఖరికి క్రిష్ణవేణి కళవళ పడింది. తను స్కూటరు మీద సరిగా కూర్చోక పోవడం, ఆలోచనల్లోకి జారిపోవటం పొరపాటయింది. ఇతనితో ఒంటరిగా రాకుండా ఉండవలసింది. ఇదేమంత మంచి పనిలాగా అనిపించటం లేదు. నిట్టూర్చింది కృష్ణవేణి.

"క్యాంటీన్లో ఏమయినా తీసుకుందాం పదండి" అని బాపూజీ అంటే, మరియాదగా ఉండదని తెలిసీ, ముభావంగా,

"వద్దు! ఇప్పటికే ఆలస్యమయింది. నన్ను మా యింటి దగ్గర విడిచి పెట్టేయండి" అని అంది క్రిష్ణవేణి. తిరుగు ప్రయాణంలో స్కూటరు స్పీడు రవ్వంత పెరిగినట్టు గ్రహించింది.

ఇదేమిటి? క్రిష్ణవేణి కూడా తన భార్యలాగే కూర్చుంటుందేమిటి? ఆశ్చర్యపోవటం ఈసారి బాపూజీ వంతయింది. ఇంటి దగ్గర దిగబెట్టి లోనికి రమ్మంటే 'మరో సారం'టూ వెళ్ళి పోయాడు బాపూజీ.

కామేశ్వరమ్మకూ, శర్మగారికీ, రవికీ ఆమె తెచ్చిన బహుమతులు నచ్చాయి.

"రవికి సరిగ్గా తగిన బహుమతి తెచ్చావు కృష్ణా. వాడి స్పీడు చూస్తుంటే నా కెప్పుడూ భయమేను." అని కామేశ్వరమ్మ మెచ్చుకుంది.

"హౌ వెరీ థాట్ ఫుల్ ఆఫ్ యూ మై చైల్డ్" అని శర్మగారూ అన్నారు.

"యూ సిల్లీ గాల్! నేనంత ఈజీగా యాక్సిడెంట్స్ చేస్తాననుకున్నావా? నీ కదేదో థ్రిల్లింగ్‌గా ఉంటుందని నేననుకుంటున్నాను క్రిష్ణా! ఓహ్ డియర్! నీ కింత భయమని నాకు తెలియలేదు. ఇందుకే నన్నమాట తమరీవేళ ఆ నేతగాడితో కలిసి మార్కెట్ అంతా వెతికేసింది" అని రవి ఆట పట్టించాడు.

మరుకుగా రవికేదో జవాబీయ బోయిన క్రిష్ణవేణి శర్మగారి ప్రశ్న విని నిరుత్తరమైంది.

"వివరమ్మాంటా అతను" శర్మగారి గొంతు గంభీరంగా పలికింది.

"మా ఆఫీసులోనే నా ప్రక్కసీటే డాడీ! అతనికి తెలిసిన గిఫ్ట్ షాపుకు తీసుకు వెళ్ళాడు. అక్కడే ఈ ప్రెజెంట్సు కొన్నాను." అని వివరించింది. తను అనుకోకుండా అన్న మాట వల్ల చెల్లెలు నొచ్చుకుందేమోనని రవి ఆమె వంక కంగారుగా చూచాడు. కానీ చెల్లెలి ముఖంలోని ప్రశాంతత చూసి సంతృప్తి చెందాడు.

శర్మగారూ తృప్తి చెందారు. అంత మాత్రానికే కూతుర్ని అనుమానించేంత సంకుచిత స్వభావులు కారు వారు. అయినా ఆడపిల్లను కన్న బాధ్యత గల తల్లి తండ్రులుగా వారా మాటా అడుగక తప్పదు. కానీ క్రిష్ణవేణి జవాబుతో వారి అనుమానాలన్నీ పటాపంచలయినాయి. "నా కూతురు తెలివితక్కువ పిల్ల కాదు. షి ఈజ్ మై డాటర్" అని ఆయన మనసులో అనుకున్నారు. మొత్తానికి ఆ రాత్రి సరదాగా గడిచిపోయింది

ఆ రోజు ఆఫీసులోకి చాలా వికసిత వదనంతో వచ్చాడు సాగర్. అంతకు కొంచెం ముందుగా వచ్చిన క్రిష్ణవేణి బాగ్ డెస్క్ క్రింద పెడుతూ సాగర్‌ను గమనించింది.

"ఏమిటో! ఇవాళ చాలా సంతోషంగా కనిపిస్తున్నారు? ఏదో విశేషం ఉండి ఉండాలి" క్రిష్ణవేణి అంది.

"విశేషమేనండి. మా చెల్లికి పెళ్ళి కుదిరిందండి. ఎన్నాళ్ళబట్టినుంచో చూస్తున్నాం సంబంధాలు ఈ పెళ్ళి వారు మా చెల్లెల్ని క్రిందటి నెల చూసి వెళ్ళారు. వచ్చిందనీ, జాతకాలు కుదిరితే ముహూర్తాలు పెట్టించమని వ్రాశారు. అతను ఒక ప్రైవేటు కంపెనీలో పర్సనల్ ఆఫీసరు. మంచి జీతం. చక్రవర్తికి సాపిద్దామని జాతకాలు తెచ్చాను కుదిరితే అంతా సెటిల్ అయినట్టే." ధారాపాతంగా చెప్పుకు పోయాడు.


"చాలా సంతోషం. మీ చెల్లెలు ఏం చేస్తున్నారు?" క్రిష్ణవేణి ప్రశ్నించింది.

"అది బియ్యేస్సీ చదివింది పాటకూడా చెప్పించాము. కట్నమక్కర లేదుట. కానీ అత్తగారికీ, ఆడబడుచులకూ ఘనంగా లాంఛనాలు కావాలిట ఈ రోజుల లెక్క ప్రకారం నయమే నన కోండి" ఇంకా ఏదో అనబోతున్న సాగర్ వాక్ప్రవాహానికి క్రిష్ణవేణి ప్రశ్న ఆనకట్ట వేసింది.

"మీ రెంత పుచ్చుకున్నారు?" అని అడిగిన ఆమె ముఖంలో కొంటెతనం స్పష్టంగా కనిపిస్తోంది. కను ముక్కు తీరు గలిగి, చామన చాయగా పొడుగ్గా ఉండే సాగర్ ముఖం చిన్నబోయింది.

"మీ అంత అందమయిన దయితే నా భార్య, మా మామగారి దగ్గ రసలు కట్నమే పుచ్చుకోక పోదును." ఉడుక్కుంటు నవ్వేస్నాడు సాగర్. అతడు తన అందం గురించి చేసిన ప్రశంస అధిక ప్రసంగ మనిపించిం దామెకు.

(ఇంకా వుంది)



# భ్రమర పంచకం

కాశీపట్నం సీతావసంతలక్ష్మి



"కట్నం తప్పక ఇచ్చితీరవలసిందేనండి! పెళ్ళి కొడుక్కి కాదూ, ఆడబడుచులకూ, అత్తగారికీ కాదు. ఆర్థిక రక్షణ లేని ఆడపిల్లలకు" తపీమని చెప్పింది. ఆమె చెప్పింది అర్థం కానట్టు చూశాడు సాగర్.

మిగతా అందరూ రావడంతో ఆఫీసు హడావిడి మొదలయింది. ఆ రోజెందుకో ప్రభాకర్రావు హాఫ్‌డే లీవు పెట్టాడు. ఇంకా పన్నెండు దాటకుండానే చక్రవర్తి చుట్టూ చేరారంతా. సాగర్ పెళ్ళికొడుకుదీ, తన చెల్లెలిదీ జాతకాలు తీసి చక్రవర్తి చేతికిచ్చాడు. ఏం చెబుతాడో అని ఆత్రుతగా ఎదురు చూడసాగాడు. అందరూ నిశ్శబ్దంగా చక్రవర్తి వైపే చూస్తున్నారు. కాగితం మీద చక్రాలూ అవీ గీసి, ఏవో లెక్కలూ అవీ చేసి, కొన్ని నిముషాలు అవి పరిశీలించి, అందరినీ సస్పెన్సులో తగినంత సేపు ముంచాక మెల్లిగా తలెత్తి చెప్పాడు. జాతకాలు కుదిరాయనీ, పెండ్లి కొడుకుది బ్రహ్మాండమయిన జాతకమనీ అన్నాడు.

"సాగర్ గారూ! మీరు పార్టీ ఇవ్వాలింక. కట్నం లేకుండా యింత మంచి పెళ్ళికొడుకును చవకగా కొట్టేస్తున్నందుకు." బాపూజీ కోరాడు.

"చవకా, ప్రియమూ ఏమిటండీ! చేపల బజారు లాగా. వారి చెల్లెలిదీ వారిదీ అదృష్టమనండి. అయినా తడిపి మోపెడయ్యే లాంఛనాలూ, పెళ్ళి ఖర్చులూ ఉన్నాయి గదా" అని నవ్వి "చక్రవర్తి గారూ! నా చేయి చూసి నాకు ఫారిన్ ట్రావెల్ ఉందో లేదో చెప్పండి మా అన్నయ్య ఎప్పుడూ 'నువ్వు ఫారిన్ వెళ్ళి ఇండియాలో అంట్లెలా తోముతారో చెబుతావా' అని అంటాడు. నాకు భలే కోపం వస్తూంటుంది" అంటూ చేయి చాచింది.

"చేయి మాత్రమే చూసి జాతకం చెప్పడం చాలా కష్టమండి. మీ జాతక చక్రం కూడా వుంటే విషయాలన్నీ ఇంకా క్లియర్‌గా తెలుసుకోవచ్చు" అంటూ ఇష్టం లేనట్లు ఆమె చేయందుకున్నాడు. విడమ చేతి నందించి ఏమి చెబుతాడో అని ఆశగా చూస్తోంది క్రిష్ణవేణి. రెండు మూడు నిముషాలు గడిచాయి. అరచేయి నొక్కాడు చక్రవర్తి. వేళ్ళు విరిచాడు వెనక్కి. బొటన వ్రేలు పట్టి అటూ ఇటూ తిప్పాడు. ముందు నాలుగు వ్రేళ్ళూ కలిపి నొక్కాడు.

*(గత సంచిక తరువాయి)*

"మీరు డబ్బు ధారాళంగా ఖర్చు చేస్తారు. వచ్చే డబ్బు వస్తూంటే మీరలా ఖర్చు పెట్టేస్తూంటారు. మీది చీకూ చింతా లేని గే లైఫ్." ఈ మాట వసేసి చుట్టూ అందరూ ఉండగా అనకూడదనే విషయం విస్మరించినందుకు నాలుక్కరుచుకున్నాడు.

"ఫారిన్ సంగతి చెప్పమంటే ఏమిటేమిటో చెబుతున్నారు." సన్నగా విసుక్కుంది క్రిష్ణవేణి.

చెయ్యి వెనక్కి తీసేసుకుంటుందేమోనని భయపడ్డ చక్రవర్తి ఆమె చేతిని కొంచెం గట్టిగా పట్టుకొని అరచేతి క్రింద వైపు భాగాన్ని పరీక్షించాడు.

"ఇదుగో ఈ అడ్డగీత మీద క్రాస్ అవుతూ మరొక లైను 'ప్లస్' లాగా ఫార్మ్ అయిందే. దీనివల్ల ఫారిన్ ట్రావెల్ తప్పదు. మీకు కోపం వచ్చినా సరేగాని, మీ వైవాహిక జీవితం సుఖమయ్యంగా ఉండి ఫారిన్‌లోనే గడుస్తుంది చాలా భాగం." ఆమె చేతిని మరోసారి పరీక్షించి తను చెప్పింది ఖాయమన్నట్టు తల పంకించాడు చక్రవర్తి.

అయిపోతే మళ్ళీగా [illegible]
| లంచవరు పూర్తి కావడాని కింక పదిహేను నిముషాలు మాత్రమే ఉంది. అందరూ ఆదరా బాదరా తమ తమ భోజనాలు కానిచ్చారు. టిఫిన్ డబ్బా తీసుకుని బాత్రూంలో కెడుతూంటే కారిడార్‌లో ఎవరో మాట్లాడుకుంటూ మధ్యలో తన పేరెత్తడంతో క్రిష్ణవేణి కాళ్ళకు బంధాలు పడ్డాయి.

"గురుడు చేతులు గట్టిగానే నొక్కాడే. ఫరవాలేదు. క్రిష్ణవేణి సుశీలలా భయస్తురాలు కాదు" ఇది బాపూజీ కంఠం

"అసలు చక్రవర్తిని, వ్యవహారం ముదిరిందని సుశీల తండ్రి పెళ్ళి చేసుకోమన్నాట్ట. అదృష్టవంతుడు! ఎలా గో బయట పడ్డాడు" సాగర్ కంఠంలో అసూయ.

"ఏమిటి వీళ్ళంటున్నది? క్రిష్ణవేణికి కళ్ళు తిరిగినంత పనయింది. ఎవరీ సుశీల? వీళ్ళందరూ ఆమె నేం చేశారు? చక్రవర్తి మంచివాడు కాదా? ఒక ఆడపిల్ల మగవాడితో స్నేహంగా ఉంటే చూసి పెడర్థాలు తీసే హక్కు వీళ్ళ కెవరిచ్చారు? స్త్రీలు స్నేహశీలత ప్రదర్శిస్తే దాన్ని లైంగికంగా తప్ప మరే విధంగానూ చూడలేరా? స్త్రీ పురుషుల సంబంధం శారీరకంగా తప్ప మానసికంగా, ఇంటలెక్చ్యువల్‌గా ఉండడానికి వీలు లేదా? ఎప్పుడు ఈ దేశంలో మనుషులు మారేది? స్నేహంలో ముందడుగు ఆడపిల్ల వేస్తే దాన్ని తప్పటడుగుగా

# భ్రమర పంచకం

మారటమే గాని, అపార్థం చేసుకోకుండా ఒక స్నేహ భరిత హృదయాన్ని తెలుసుకోలేరా?" ఈ సంఘం మీద విపరీతమయిన కోపం వచ్చింది క్రిష్ణవేణికి.

ప్రభాకరరావు వచ్చేసినట్టున్నాడు. అందుకని కారిడర్‌లో మనుషు లెవరూ లేరు ఆమె బైటి కొచ్చేసరికి.

ఆ మధ్యాహ్న మంతా అన్య మనస్కంగా ఉండి పోయింది సాయంత్రం యిల్లు చేరాక కూడా ఆమె చికాకు పోలేదు. బాగ్ అలమారలో ఓ ప్రక్కగా పెట్టింది స్నానం చేసి, వేరే శుభమైన తెల్లటి బట్టలు వేసుకుని ఇవతలకు వచ్చాక కాస్త బాగున్నట్టనిపించింది. డైనింగ్ రూంలో కొచ్చింది క్రిష్ణవేణి బల్లమీద టిఫినూ, టీ రెడీగా పెట్టి తల్లి అక్కడే నుంచుంది ఏదో చెప్పడాని కుపక్రమిస్తున్నట్టు.

"పుట్టిన రోజుకి బట్టలు కొనుక్కోవూ క్రిష్ణా! డాడీ ఇవాళ బజారుకు తీసుకెడతా నన్నారు. అంచేత మరే స్నేహితురాళ్ళకీ వెళ్ళకు." కామేశ్వరమ్మ చెప్పింది. అలిసి వచ్చి ఆకలితో టిఫిన్ మీద దాడి చేస్తున్న కూతుర్ని చూస్తే ఆవిడకి ప్రేమ పొంగి పోయింది. ఎందుకీ ఉద్యోగం? హాయిగా నీడ పట్టున ఉండక. నవనవలాడుతూండే పిల్ల కాస్త చిక్కింది. చెబితే వినరు మరి. అడ్డాలో బిడ్డలుగానీ, గెడ్డాలొచ్చాకానా? పిల్లలు పెద్దవాళ్ళయి


నాలా ఇష్టాలను బిడ్డలు గౌరవించాలని తెలిపిన కామేశ్వరమ్మ, మనసులోని మాట పైకి అనలేదు.

'నిధి వస్త్రాలయం' ముందు కారాగింది. ముందరి వైపు నుండి కామేశ్వరమ్మ, డ్రైవింగ్ సీట్లోంచి శర్మగారూ దిగారు. వెనుక సీట్లోంచి క్రిష్ణవేణి దిగింది కారు డోర్సన్నీ లాక్ చేసి షాపులో కెళ్ళారు. ప్రతియేడూ తన పుట్టిన రోజుకి రెండు చీరలు ష్యూర్. ఒకటి అన్నయ్య, ఒకటి నాన్నగారూను. ఈ యేడు తను తన స్వార్జితంలో కూడా ఓ చీర కొనుక్కోబోతోంది. నాది అని అనుకోగలిగిన ఈ అనుభవం వర్ణింప నలవికాదు. మూడు చీరలు! చీరలంటే స్త్రీ సహజమైన మక్కువ క్రిష్ణవేణికి కూడా ఉంది మరి. ఇంత సంతోషంలో కూడా ఒక్కసారి ఆరోజు ఆఫీసులోని సంఘటనలు జ్ఞాపకం వచ్చి కలుక్కుమంది ముల్లులా.

"రండమ్మా! ఈ మధ్య చాలా రోజులయి ఇటు రాలేదు తమరు. బాగున్నారా అమ్మ" షాపతను మర్యాదగా, పరామర్శిస్తూ లోనికి ఆహ్వానించాడు. చిరునవ్వులతో లోనికి ప్రవేశించారు. ట్యూబ్‌లైట్ల కాంతిలో ధగ ధగా మెరిసి పోతున్నాయి చీరలు. ఎయిర్ కండిషన్ చేయబడ్డ ఆ షాపులో చల్లగా ఆహ్లాదకరంగా ఉంది. చీరల సెలెక్షన్ మొదలు పెట్టింది ముందు చూపు గల తల్లి, పట్టుచీర కొన్నది — ముదురు ఆకుపచ్చరంగు చీరకు నారింజ పండు రంగు జరీ బార్డరుంది. రవి ఇచ్చిన డబ్బుతో తెల్లని అమెరికన్ జార్జెట్ చీర మీద ఎర్ర గులాబీలున్నది కొన్నది. తన డబ్బుతో ఏం చీర కొనుక్కోవాలి? ఏమీ తోచక కుంకం రంగు మీద జరీ బుటాలున్న వెంకటగిరి చీర ఎంచుకొంది.

"అరె! మీరిక్కడున్నారేమిటి విశేషం! ఇవాళ మిమ్మల్ని బ్యాంకులో కలుద్దామను కుంటే వీలవలేదు." వెనక్కి తిరిగింది. "మీ జడ చూస్తూనే పోల్చుకున్నాను." శర్మగారూ, కామేశ్వరమ్మ ముఖాలు చిట్లించారు 'వీడెవడా?' అన్నట్టు.

"ఈయన శ్రీనివాసులు అని మా బాంకి కష్టమర్ డాడీ." అంతకన్నా చెబుదామంటే క్రిష్ణవేణికే అతని గురించి యింకేమీ తెలియదు. "వీరు మా నాన్నగారు."



"నమస్కారమండి! నేనిక్కడే బిజినెస్ చేస్తుంటాను. మాది మోటర్ సర్వీస్ సెంటర్- అదే లక్ష్మి సర్వీస్ సెంటర్ దాని ప్రక్కనున్న పెట్రోలు బంకూ మావే. మా బంకుకి రండి సార్! మేము కార్ సర్వీసింగూ అదే కాకుండా, రిపేర్స్, రోడ్ టాక్స్ అండ్ లైసెన్స్ రిన్యూవల్ అన్నీ చేసి పెడతాం." సడన్‌గా వాసు బిజినెస్ మాన్‌లా మాట్లాడాడు. అతనిచ్చిన వివరాలు శర్మగారికి చాలా ఆసక్తి కలిగించాయి. మూడు నెలల కోసారి ఆర్‌టీవో ఆఫీసులోని క్యూల్లో గంటల తరబడి వృధా చెయ్యవలసి వస్తూంటుంది. వీళ్ళు ఆ పన్లు కూడా చేస్తారుట. బాగుంది అనుకున్నారు. క్రిష్ణవేణి మిగతా జాకెట్లు సెలక్షనూ అదీ పూర్తి చేసుకొచ్చేవరకూ శర్మగారు వాసుతో ఏవో పిచ్చాపాటి కబుర్లతో కాలక్షేపం చేశారు. శర్మగారికి వాసు చాలా వచ్చినట్టు తోచింది క్రిష్ణవేణికి.

ఈ మాటు తన పుట్టినరోజు ఆదివారం నాడు పడినందుకు చాలా సంతోషించింది


ఎంబ్రాయిడరీ, టాటింగ్, నిటింగ్, క్రోషెట్ మరియు హస్తకళ చేయటం తెలిస్తే చాలు మీరు గెలువగలరు!

chic-modithread-షిక్-మోదిథ్రెడ్‌వారి

"కుట్టుపని పోటీ"



రూ. 1½ లక్షలకు పైగా విలువైన బహుమతులను గెలవండి!
పాల్గొనడం చాల సరళం! గెలవడం ఎంతో సులభం!
ఉల్లాసకరమైన TCI SITA Holiday

**ఆకర్షణీయమైన గొప్ప రాష్ట్రీయ బహుమతి!**

అఖిల-భారత సర్వోత్కృష్ట ఎంట్రీకి షిక్ మోదిథ్రెడ్ నీడిల్ వర్క్ క్వీన్ ట్రోఫీ మరియు TCI SITA వారి రూ. 16,500/- విలువ చేసే, అన్ని ఖర్చులతో కూడిన, 21 రోజుల అటు తీరం నుండి ఇటు తీరం వరకు అమెరికా ఉల్లాసయాత్ర!

**ప్రవేశ రుసుం లేదు!**
**పాల్గొనడం ఎలాగంటే!**
మీరు చేయాల్సినదల్లా ఆకర్షణీయమైన రంగులలో, రంగు పోనటువంటి మోది దారాలను తెచ్చి ఎంబ్రాయిడరీ, క్రోషెట్, టాటింగ్, నిటింగ్ లేక హస్త-కళ చేసి పంపడమే. 20 సెం.మీలు x 20 సెం.మీలకు తగ్గని సైజులో మీకు నచ్చే ఏ రకపు కుట్టు పని అయినా సరే చేసి పంపండి. రకము ఏదైనా కాని, స్వచ్ఛత, రంగుల మేళవింపు, డిజైను యొక్క అందంపైన ఆధారపడి ఎంట్రీల ఉత్కృష్టత నిర్ణయింపబడుతుంది. పోటీకి సంబంధించిన అన్ని వివరములు, నియమావళి మరియు ఎంట్రీ కూపనులు మోదిథ్రెడ్ డీలర్లందరి వద్దా, మోదిథ్రెడ్ క్రాఫ్ట్ షాపులలో మోదిథ్రెడ్ డిపోలలో, మరియు పంపిణీదార్ల వద్ద మరియు షిక్ పత్రిక మార్చి, ఏప్రిల్, మే, జూన్, జూలై మరియు ఆగస్టు 1979 సంచికలలో కూడా లభించును. ప్రతి ఎంట్రీతో పాటు మీరు ఉపయోగించిన మోది దారముల లేబుల్స్‌ను మరియు ఎంట్రీ కూపన్‌ను జత పర్చండి.

**బహుమతులు గెలవడానికి ఎన్నో అవకాశాలు!**
బహుమతులు గెలవడానికి మీకు ఎక్కువ అవకాశాలు ఇవ్వడానికి దేశం మరియు పోటీ 10 ప్రాంతాలుగా విభజింపబడినవి. ప్రతి ప్రాంతానికి 80 బహుమతులు వుంటాయి. అంటే—మొత్తం 800 బహుమతులు మరియు 10 ప్రాంతాలలో మొదటి బహుమతి లభించిన ఎంట్రీల నుండి ఎన్నుకోబడిన ఎంట్రీకి గొప్ప రాష్ట్రీయ బహుమతి.

**గెలవడానికి 801 బహుమతులు!**
**(మీ ప్రాంతంలో 80 బహుమతులు)**
పది 1వ బహుమతులు: ZENITH 165 లీటర్ రెఫ్రిజిరేటర్స్ విలువ ప్రతి ఒకటికి రూ. 4,275/-
పది 2వ బహుమతులు: Oberoi Hotel ద్వారా ఒక దంపతికి గోవా, కాశ్మీరు, డార్జిలింగ్, సిమ్లా మరియు గోపాలపూర్-ఆన్-సీ రమ్యమైన రిసార్ట్ హోటళ్ళలో పది 5 రోజుల విహార యాత్ర ఏర్పాటు.
పది 3వ బహుమతులు: modifloor వారి మెషిన్‌తో తయారుచేయబడిన ప్రపంచ ప్రసిద్ధ తివాచీలు. విలువ ప్రతి ఒకటికి రూ. 2600/-
పది 4వ బహుమతులు: MERRITT కుట్టు మెషీన్లు విలువ ప్రతి ఒకటికి రూ. 1,565/-
పది 5వ బహుమతులు: TRUPTI. కిచెన్ సెట్లు. విలువ ప్రతి ఒకటికి రూ. 1000/-
**వీటితో పాటు:**
150 యోగ్యతా బహుమతులు. modicotton వారి సల్వార్ కమీజు సూట్లు. మీరే తయారు చేసుకొనే లాంటివి—విలువ ప్రతి ఒకటికి రూ. 65/-
500 కాన్సొలేషన్ బహుమతులు షిక్ ప్రచురణల నుండి. విలువ ప్రతి ఒకటికి రూ. 40/-
100 బోనస్ బహుమతులు. ప్రతి ఒకటి రూ. 25/- విలువ చేసే గిఫ్ట్ హేంపర్స్. బ్రౌన్ అండ్ పోల్సన్ మరియు REX ఉత్పాదకులు కార్న్-ప్రోడక్ట్స్ నుండి

నేడే షిక్ చందాదారులుగా చేరండి
వార్షిక చందాలో రూ. 20/-ఆదా చేసుకోండి. న్యూస్ స్టాండ్ రేటు. 12 సంచికలకు రూ. 60/- 1 సం. చందా రూ. 40/- 2 సం. చందా రూ. 75/- మీ పోస్టల్ ఆర్డరులను, డ్రాఫ్టులను లేక మనియార్డరులను షిక్ ప్రచురణల పేరట బొంబాయిలో చెల్లింపబడేలా పంపండి.
To subscribe, mail this to
CHIC PUBLICATIONS,
89, Bhulabhai Desai Road, Bombay 400036.
OR VIJAY STORES
231, Dr. D.N. Rd., Commissariat Bldg.,
Fort, Bombay 400001.
Name: ________
Address: ________
Enclosed Postal Order for Rs. ____
for ____ years subscription from ____

chic కళాత్మక, వినోదదాయక ఫేషన్ మేగజైను.

త్వరపడండి! పోటీ ముగింపు తేదీ 31 ఆగస్టు '79.

మీ ఎంట్రీని మీ ప్రాంతం మోదిథ్రెడ్ డిపోకు పంపండి. చిరునామా వివరాలకై నియమావళిని చూడండి. ప్రప్రథమ షిక్ మోదిథ్రెడ్ పిల్లల కుట్టుపని పోటీ ప్రకటనకై పిల్లల పత్రికలను చూడండి.

# గండం గడిచి పిండం బయటపడితే


ఆపద తప్పితే చాలు అన్న అర్థంలో యీ పలుకుబడిని ఉపయోగిస్తుంటారు.

ఎన్నో అధునాతన వైద్య సదుపాయాలున్న యీ రోజుల్లో కూడా "కాన్పు" అంటే భయమే. అదే మొదటి కాన్పు అయితే, అంతా ఎంత భయపడతారో చెప్పనవసరం లేదు. డాక్టరు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించినప్పుడు, ఆ గర్భిణీ స్త్రీ, ఆమె బంధువర్గం, ఎలా కంగారు పడిపోతుంటారో కూడా చెప్పనవసరం లేదు. అందుకే యీ నాటికీ, బిడ్డ బిడ్డకూ గండం అన్న భీతి అందరకూ ఉంది.

వెనుకటి రోజుల్లో–వైద్య సహాయం లేని రోజుల్లో– యూరిన్ టెస్టులూ, బ్లడ్ గ్రూపులూ, బ్లడ్ టెస్టులూ, మొదలగునవి తెలియని రోజుల్లో, ప్రాంతాల్లోని తెలిసీ, తెలియని మంత్రసానులపై ఆధారపడే కాలంలో, "కాన్పు" ప్రతి "కాన్పు" గండంగా ఉండి ఉండేదనటంలో అతిశయోక్తి లేదు. కాన్పు అయితే చాలు గండం గడిచినట్టేనని అభిప్రాయపడేవారు. దానిపై వచ్చిందే యీ పలుకుబడి.

అలా చావుకు తెగించి, తన పొట్టను చీల్చి మరొకరికి జీవితాన్ని యిస్తుంది కాబట్టే, స్త్రీ మూర్తిని దేవత అన్నారు. ప్రసవ వేదన సమయంలో, యమదేవుడొచ్చి, ఆమెను, నీవు వస్తావా, నీ బిడ్డను పంపుతావా అంటే, నేనే వస్తా స్వామీ, నా బిడ్డను కాపాడు అని, యముడ్ని కూడా కోరుకుంటుందట. స్త్రీ అలాంటి త్యాగమూర్తి.

– పద్మావతీ గంగాధర్




## భ్రమర పంచకం

చిన్న పిల్లలా సరదా పడుతున్న క్రిష్ణవేణిని చూసి శర్మగారూ, కామేశ్వరమ్మా నవ్వుకున్నారు. పార్టీ లంటూ ఎవరినీ పిలవటం అలవాటు లేక పోయినా సరదాకొద్దీ ఇంట్లో కేక్ చేసింది ప్రతిసారి లాగే. అందరి పుట్టిన రోజులకి ఆవిడ కేక్ చేయడం పరిపాటే. కానీ ఆవిడ పుట్టిన రోజున మాత్రం క్రిష్ణవేణి ఆవిడని ఆ రోజంతా ఏ పనీ చేయనియదు. ఉదయపు పనీ వంటా చేసి సాయంత్రానికి కన్వీనియెంట్‌గా అలిసి పోతుంది క్రిష్ణ. అది చూడలేక సాయంత్రం రవో లేక శర్మగారో ఆవూరిలో ఉన్న త్రీస్టార్ హోటల్ "చారిస్మా"లో డిన్నర్‌కి రిజర్వ్ చేయిస్తుంటారు. రొటీన్ ఇంతవరకూ మారలేదు.

ఆదివారం సాయంత్రం తల్లి కొన్న ఆకుపచ్చరంగు పట్టుచీర మీద అదేరంగు జాకెట్టు తొడుక్కుని, పచ్చరాళ్ళదుద్దులు, నెక్లేస్, చేతికి బంగారం గాజుల మధ్య అవే రంగు గాజు గాజులు వేసుకొన్న క్రిష్ణవేణి, వన కన్యలా మెరిసి పోతోంది శర్మగారు లాన్‌లో పడక కుర్చీలో పడుకొని విశ్రాంతిగా ఆరోజు ఎక్స్‌ప్రెస్ ఆఫ్ ఇండియా చదువుతున్నారు. వాతావరణం చల్లగా ప్రశాంతంగా ఉంది. ఉండుండి చిన్న చిరుగాలి వీస్తోంది.

"నమస్కారం శర్మగారూ!" వాసు కంఠ స్వరం విని తలెత్తి పైకి చూసి "రండి శ్రీనివాసులు గారూ! పదండి లోపలే కూర్చుందాం" అంటూ లోనికి దారి తీశారు శర్మగారు అతన్ని సోఫాలో కూర్చోమని లోపలికెళ్ళి క్రిష్ణవేణితో "క్రిష్ణా శ్రీనివాసులు గారొచ్చారు" అనటం వినబడింది వాసుకి.

బాంకికి వచ్చేటప్పుడు అతి సామాన్యమైన అలంకరణతో ఎదుటి వ్యక్తిని ఎమడ దూరంలో ఉంచేటట్టుండే ఆమెకూ, ఇంటి దగ్గరి ఈ క్రిష్ణవేణికీ పోలికే లేదు. సర్వాలంకార భూషితురాలై దేవకన్యలా వెలిగి పోతోం దీమె. వాసు ఒక క్షణం పాటు ఆమె నుంచి చూపులు మరల్చుకోలేక పోయాడు. తదేకంగా తనను తినేసేలా చూస్తున్న వాసుని చూసి చికాకు పడింది క్రిష్ణవేణి.

"మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే" అంటూ ఒక చిన్న పాకెట్ అందించాడు. అది విల్సన్ పెన్ సెట్.

"థాంక్యూ, బట్ యూ నీడ్ నాట్ హేవ్ బాదర్డ్" అంటూ టిఫిన్ తెచ్చే నెపం మీద లోని కెళ్ళి పోయింది.

కేక్ పీస్, ఆలూ బోండా చట్నీ, బర్ఫీలు రెండు రకాలూ, ఉప్మా ప్లేటుమ ఖాళీచేసి, తృప్తిగా కాఫీ తాగి కాసేపు శర్మగారితో మాట్లాడి వెళ్ళడాని కుద్యుక్తుడయ్యాడు.

"విన్నిసార్లొచ్చినా ఇంత వరకూ రవి గారిని కలవటమే పడలేదండీ" అన్నాడు వాసు.

"సాయంత్రమయ్యేసరికల్లా ఆస్కూటర్ మీద ఎక్కడికో వెళ్ళందే తోచదు వాడికి. మిమ్మల్నోసారి కలవమని చెప్తాలెండి. ఇవాళ పిక్చర్‌కి టికట్స్ బుక్ చెయ్యడానికివెళ్ళాడు. అన్నట్లు స్కూటరంటే జ్ఞాపకం వచ్చింది. నా కారుదీ, రవి స్కూటరుదీ కొంచెం రోడ్డు టాక్స్ కట్టించి పెడతారూ? మీ బంక్‌లో తరువాత మెంబరవుతాను"అంటూ డబ్బు తేవడానికి లోపలి కెళ్ళారు శర్మగారు.

"తప్పకుండా" అని వాసు క్రిష్ణవేణి వంక తిరిగి అన్నాడు "అన్నట్లు చెప్పడం మరిచిపోయాను. నేను... పత్రికకు పంపిన సుభాషితాలు ప్రచురిత మయ్యాయి. ఆ పత్రికకు అప్పుడప్పుడు ఉత్తరాలు కూడా వ్రాస్తూంటాను. తప్పక చదవండి."

వచ్చే నవ్వు నాపుకుంటూ "ఆ పత్రిక మేము కూడా కొంటాము. ఏ వారం నంచికో చెప్పండి" అంది కృష్ణవేణి.

మధ్య నున్న టీపాయ్ మీద నుంచి ఓ పత్రికను ఇవతలికి తీసి "ఇదిగో ఇందులోనే ఉన్నాయి" అని జవాబిచ్చేంతలో కారు పాస్ బుక్కు, స్కూటరు కాగితాలూ, నూట ఏభై రూపాయలూ తీసుకుని శర్మగారు వచ్చారు.

"సారీ ఫర్ ది ట్రబుల్. బట్ విూ బంక్‌లో మొదలు పెట్టిన ఈ సర్వీస్ చాలా ఉపయోగకరమైనది" అంటూ అభినందించారు.

వాసు వెళ్ళి పోయాడు. విసిమిదయింది. రవి టిక్కట్లతో వచ్చాడు. ఆకళ్ళలేవంటూ విరాం భోజనాలు చేయలేదు. "దర్టిగో" అనే హిచ్ కాక్ ది, ఇంగ్లీషు సినిమా చూసి వచ్చారు. బట్టలు మార్చుకుని నైటీ తొడుక్కుని నిద్ర పట్టక, వాసు చెప్పిన పత్రిక తెచ్చి సుభాషితాల కోసం వెదక వారంభించింది క్రిష్ణవేణి. అన్నీ ప్రేమని గురించి నవే అందులో ఒక్కటి మాత్రం క్రిష్ణ వేణికి కోపం తెప్పించింది.

"ముద్దు రహస్యంగా పెట్టుకున్నప్పుడే దాని తీయదనం విక్కువ సేపు జ్ఞాపక ముంటుంది." "స్టుపిడ్" అని తనని చదవ మనడంలో వాసు ఉద్దేశ్య మేమిటి? కోపంగా సణుక్కుని, ఆ పుస్తకాన్ని గిరాటేసి లైటార్పి, ఆదేకోపంలో పడుకుని నిద్ర పోయింది.

ఆదే సమయంలో -

"ఆ వాసుని మీరు పిలిచారా" కామేశ్వరి శర్మగారి నడిగింది.

"లేదే! క్రిష్ణ పిలిచిందేమో నను కున్నాను. ప్రెజెంట్ కూడా తెచ్చాడుగా అందుకని." శర్మగారి జవాబుకు కలవర పడుతూ తిరిగి అంది కామేశ్వరి.

"మీరేపిలిచారని అది అనుకుంటోంది."

"మాడు కామూ, క్రిష్ణవేణి అందరిలా కాదు. బాధ్యతలు తెలిసిన పిల్ల. అంచాత ఎవరైనా దాని వెంట పడ్డా లేదా స్నేహం చేసినా, దాని మంచి చెడ్డలు చూసుకో గలిగిన ప్రాజ్ఞురాలు. డోంట్ వరీ" అంటూ శర్మగారు సముదాయించారు.

కానీ సున్నిత మనస్కురాలయిన క్రిష్ణవేణికి, వాసు రాక, అతని చొరవా, అసహ్యాన్నీ చీకాకునీ పెంచాయే కానీ, కనీసం స్నేహధర్మంగా మాటాడాలనయినా అనిపించలేదు. విసుగ్గా ఉన్న మూడ్ లోనే ఆఫీసుకు బయల దేరింది. బస్సులో జాగా లేదు ఆటే. కిక్కిరిసి ఉంది. రెండు స్టాపుల తరువాత బస్సులోకి కష్టపడి ఎక్కిన ప్రభాకర్రావును చూసి ఆశ్చర్య పోయింది.

"మీ కారు కేమయింది?" ప్రశ్నించ కుండా ఉండలేకపోయింది.

"చిన్న రిపేరొచ్చింది నిన్న. వాసు వాళ సర్వీసు గరేజీలో ఉంది." అంటూ దగ్గర కొచ్చి తగులుతూ నిలబడ్డాడు. తరువాత స్టాపులో మరింత మంది ఎక్కారు తోసుకుంటూ. క్రిష్ణవేణిని రాసుకుంటూ వెళ్ళాలని చూస్తున్న కాలేజీ కుర్రాళ్ళని కోపంగా చూస్తూ ప్రభాకర్రావు చటుక్కున ఆమె చుట్టూ చెయ్యి వేసి కొంచెం దగ్గరికి లాక్కున్నాడు.


"ఆ మొగ వెధవ లందరూ నీమీద పడి పోతున్నారు" అంటూ తన చర్యను సమర్థించాడు స్టైగా.


తను మాత్రం మగాడు కాదూ? ఆఖరికి తన అన్నయ్య లాంటి ప్రభాకర్రావు కూడా ఇదేం ప్రవర్తన? అతను చేసిన ఈ పనికి క్రిష్ణవేణి చాలా బాధ పడింది. బాంక్ స్టాప్ రాగానే అతని కొరకు ఆగకుండా గబగబా నడిచింది పీడ వదిలించుకోవాలన్నట్లు.

ఆ రోజు బాంక్‌లో అందరితోనూ అంటీ ముట్టనట్లే ఉంది. సాయంత్ర మవుతూంటే వాసు వచ్చాడు. అతి సంతోషంగా క్రిష్ణవేణి వైపుకి రాబోయి, ఆమె ముఖం చూసి ఏదో తప్పు చేసిన వాడిలా అక్కనే ఉన్న సాగర్ కేసి వెళ్ళాడు.

"సాగర్ గారూ! నా ఎకౌంటులో ఎంత బాలన్సుందో చెబుతారా" వాసు ప్రశ్నించాడు.

"ఒక్క నిముషం. క్రిష్ణవేణి గారూ జస్ట్ మినిట్" అంటూ ఆమె తల ఎత్తే





## భ్రమర పంచకం

లోపునే ఆమె కూర్చున్న కుర్చీ వెనక చెయ్యేసి ఆమె వీపు మించి లెడ్జర్ బుక్‌లోకి చూడ సాగాడు. క్రిష్ణవేణి కోపంతో ఊగిపోయింది. ఛ్రరుమని లేచి నిలబడింది. ఏమిటి వీళ్ళ ఉద్దేశ్యం? తాను ఎవరనుకుంటున్నారు? ఉన్నట్టుండి లేచేసరికి, వంగి వున్న సాగర్ గెడ్డానికి ఆమె తల కొట్టుకుంది బలంగా కన్నుమి నాలుక తెగింది.

"ష్ ! చచ్చాను" అంటూ నోటిమీద చేతి నుంచుకొని వాష్ బేసిన్ వైపు పరుగెత్తాడు సాగర్.

రెండు చేతుల్తోనే బరువుగా ఉన్న ఆ బుక్కును సాగర్ డెస్క్ మీద ఎత్తి దబీమని పడేసింది.

"ఎస్‌బి ఎకౌంట్లు చూసేది నేను. అడ్డమైన వారినీ ఏందు కడుగుతారు" నిప్పులు కురిపిస్తూ వాసుతో అంది క్రిష్ణవేణి నోట మాట రాక పిచ్చివాడిలా చూస్తున్నాడు వాసు. చక్రవర్తి, బాపూజీ, రామక్రిష్ణ ఆత్రుతగా గమనించ సాగారు. తిరిగి తన సీట్లో కూలబడి గబగబా రిజిగ్నేషన్ లెటర్ గీకి పడేసింది. ఎగిరి కుండా పేపర్ వెయిట్‌ను గట్టిగా శబ్దం చేస్తూ పెట్టింది. బాగ్ తీసుకుని గుమ్మం వరకూ వెళ్లేసరికి ఏదో గొడవ జరుగుతోందని గ్రహించిన ప్రభాకర్రావు తనరూం లోంచివతలకు వచ్చాడు. ప్రశ్నార్థకంగా అందరి వంకా చూశాడు. అందరూ అపరాధుల్లా తలలు వంచారు రామకృష్ణ మాత్రం దగ్గరకు వచ్చి క్రిష్ణవేణి రాసి పెట్టిన కాగితం తీసిచ్చాడు తనకంతే తెలిసిందన్నట్టు. గబగబా చదివాడు ప్రభాకర్రావు.

"మీరందరూ నామీద చూపిన అభిమానం మరువలేను. థాంక్స్" అంటూ గిరుక్కున వెనుదిరిగి వెళ్లిపోతున్న క్రిష్ణవేణిని ఆపేశక్తి లేనట్టు అతని తల వంగిపోయింది.

* * *

టాక్సీలో కూర్చున్న క్రిష్ణవేణి మనసంతా చికాకు, ఉడుకు మోత్తనంతో, కోపంతో బుసలు కొడుతోంది. తనయితే తన తల్లితండ్రుల అండ చూసుకుని ఉన్నఫళంగా ఉద్యోగం మానేసింది. మరి అవసరానికి ఉద్యోగినులయిన ఆడవారి మాటేమిటి? ఆమె మనసులోని ప్రశ్న ప్రశ్నగనే మిగిలిపోయింది.

(అయిపోయింది)

పి. డి. పి., డి. ఏ. ఆర్. పల్లిసారధి.

నాకు ఓ అమ్మాయి పరిచయం అయ్యింది. రోజూ నన్ను చూస్తుంది. నేను కూడా చూస్తాను. ఆ అమ్మాయి నన్ను ప్రేమిస్తోందా? లేక నేను అమ్మాయిని ప్రేమిస్తున్నానా?

ఎవ్వడిగితే ఏం చెప్తాను - సోదరకాళ్ళలిగాని?

జి. వి. పి పొన్నూరు.

దిక్కులేనివాడికి దేవుడే దిక్కు అన్నారు. మరి దేవుడు కూడా దిక్కులేనివాడేకదా. అతని కెవరు దిక్కు?

పూజారి,

వీర్. సామర్లకోట.

వరకట్నం తీసుకోకూడదని మా పెదనాన్న కుర్రాడు దీక్షించుకుని కార్యంలో అతనిపెళ్లి తండ్రులు కట్నం లేకుండా పెళ్లి చేశారు. ఇప్పుడు అతనిని అంతా ఏమంటున్నారో తెలుసా? అతనికేదో లోపం ఉందని, అందుకే కట్నం తీసుకోలేదని.

మరి స్వంత విషయాలు ఇలా పబ్లిక్ నాటకం ఆడుతుంటే వచ్చే గొడవలే ఇవి. లోతులేని చోట్ల నీళ్ళు గలగల ఎక్కువ ఉన్నట్టు మరి పబ్లిసిటీకోసం ఇలా గోల చేసుకుంటే అంతే ఉంటుంది. కట్నం తీసుకోక పోవడమే ఘనకార్యం అనుకుంటే ఎలా? చాలామంది పెద్దలు పైకి హడావుడి లేకుండా డబ్బు ప్రసక్తి లేని పెళ్లిళ్లు చేస్తూనేవున్నారు. కట్నం యివ్వలేదోయ్! కట్నం పుచ్చుకోలేదోయ్! అని ఇల్లెక్కి కోడిలా కూస్తే బెడిసికొడుతుంది. పెళ్లికి పిల్లా పిల్లాడూ వారి యిష్టాయిష్టాలూ ముఖ్యం. మిగిలినవన్నీ సెకండరీ.